# కర్మాతీతస్థితి యొక్క గుహ్య పరిభాష..... 18-12-87

**కర్మబంధన యొక్క త్రాళ్ళు నుండి ముక్తి అయ్యి కర్మాతీతస్థితికి సమీపంగా వెళ్ళే యుక్తులు చెప్తూ విదేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-**

ఈరోజు విదేహి బాప్‌దాదా విదేహి స్థితిలో స్థితులైన తన యొక్క శ్రేష్టమైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ విదేహిగా అయ్యే లేదా కర్మాతీతంగా అయ్యే శ్రేష్టలక్ష్యం పెట్టుకుని సంపూర్ణ స్థితికి సమీపంగా వస్తుంది. కనుక ఈ రోజు బాప్‌దాదా పిల్లల యొక్క కర్మాతీత, విదేహిస్థితి యొక్క సమీపత చూస్తున్నారు.ఎవరెవరు ఎంత సమీపంగా చేరుకున్నారు? బ్రహ్మబాబాని ఎంతగా అనుసరించారు లేదా ఎంతగా అనుసరిస్తున్నారు? అని. అందరి లక్ష్యం అయితే బాబాకి సమీపంగా మరియు సమానంగా అవ్వాలి అని ఉంది. కానీ ప్రత్యక్షరూపంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు.ఈ దేహంలో ఉంటూ విదేహి అంటే కర్మాతీతంగా అయ్యే ఉదాహరణ సాకారంలో బ్రహ్మబాబాలో చూసారు.కర్మాతీతంగా అవ్వడానికి ఏ విశేషత ఉండాలి? ఎప్పటివరకు ఈ దేహం ఉంటుందో, కర్మేంద్రియాలతో ఈ కర్మక్షేత్రంలో ఎంత వరకు పాత్ర అభినయిస్తారో అప్పటివరకు కర్మ చేయకుండా సెకను కూడా ఉండలేరు. కర్మాతీతం అంటే కర్మ చేస్తూ కర్మ బంధనకి అతీతంగా ఉండటం.

1. బంధన మరియు 2. సంబంధం. కర్మేంద్రియాల ద్వారా కర్మసంబంధంలోకి రావటమనేది వేరే విషయం, కానీ కర్మ బంధనలో బంధించబడటం అనేది వేరే విషయం. కర్మబంధన అనేది కర్మ యొక్క హద్దు యొక్క ఫలితానికి వశీభూతం చేస్తుంది. వశీభూతం అంటే ఏదోక దాని యొక్క వంశంలోకి వచ్చేస్తారు. వశమైపోయినవారు భూతంలా భ్రమించేవారిగా అవుతారు. ఏవిధంగా అయితే అశుద్ధ ఆత్మ భూతంగా అయ్యి ప్రవేశిస్తే మనుష్యాత్మల పరిస్థితి ఎలా ఉంటుంది? పరవశం అయ్యి భ్రమిస్తూ ఉంటారు. అదేవిధంగా కర్మకి వశీభూతం అంటే కర్మ యొక్క వినాశీఫలితం యొక్క కోరికకు వశీభూతం అయితే కర్మబంధనలో బంధించబడి బుద్ధి ద్వారా భ్రమిస్తూ ఉంటారు. దీనినే కర్మబంధన అంటారు కర్మబంధనలో చిక్కుకున్నవారు స్వయం అలజడి అవుతూ ఉంటారు మరియు ఇతరులని కూడా అలజడి చేస్తారు. కర్మాతీతం అంటే కర్మకి వశం అయ్యేవారు కాదు కానీ యజమాని అయ్యి, అధికారి అయ్యి, కర్మేంద్రియాల సంబంధంలోకి వస్తారు. వినాశీ కోరికకు అతీతం అయ్యి కర్మేంద్రియాల ద్వారా కర్మ చేయిస్తారు. ఆత్మ యజమాని కర్మకి ఆధీనం అవ్వదు కానీ అధికారి అయ్యి కర్మ చేయిస్తుంది. కర్మేంద్రియాలు ఆకర్షితం చేస్తున్నాయి అంటే కర్మకి వశీభూతం అవుతున్నారు, ఆధీనం అవుతున్నారు, బంధనలో బంధిస్తున్నాయి. కర్మాతీతస్థితి అంటే వీటికి అతీతంగా ఉండటం. కళ్ళు పని చూడటం కానీ చూసే పని చేసేవారు ఎవరు? కళ్ళు పనిచేసేవి, మరియు ఆత్మ పని చేయించేది. చేయించే ఆత్మ, చేసే కర్మేంద్రియాలకి వశం అవ్వడాన్నే కర్మబంధన అంటారు. చేయించేవారిగా అయ్యి కర్మ చేయించండి, దీనినే కర్మసంబంధంలోకి రావటం అంటారు.కర్మాతీత ఆత్మ సంబంధంలోకి వస్తుంది కానీ బంధనలో ఉండదు. అప్పుడప్పుడు అంటారు కదా, మాట్లాడాలనుకోలేదు కానీ మాట్లాడేసాము, చేయాలనుకోలేదు కానీ చేసేసాము అని. అటువంటి ఆత్మనే కర్మబంధనకి వశీభూతం అయిన ఆత్మ అని అంటారు. అటువంటి ఆత్మను కర్మాతీతస్థితికి సమీపమైన ఆత్మ అని అంటారా? లేదా

Created by Universal Document Converter

దూరంగా ఉన్న ఆత్మ అంటారా? కర్మాతీతం అంటే దేహం, దేహసంబంధాలు, దేహపదార్ధాలు లౌకికం మరియు అలౌకికం రెండు సంబంధాల బంధనాలకు అతీతంగా ఉండటం. అనటానికి దేహసంబంధం, దేహసంబంధీకుల సంబంధం అని అంటారు, ఇవి సంబంధాలే కానీ దేహానికి, దేహసంబంధాలకు ఆధీనం అయితే ఆ సంబంధం కూడా బంధనగా అయిపోతుంది. సంబంధం అనే మాట అతీతమైన మరియు ప్రియమైన స్థితిని అనుభవం చేయించేది. ఈరోజుల్లో సర్వాత్మల సంబంధం బంధనరూపంలో మారిపోయింది. సంబంధం ఎప్పుడైతే బంధన రూపంలో మారిపోతుందో అది స్వయాన్ని ఏదోక రూపంతో అలజడి చేస్తూ ఉంటుంది, దు:ఖం యొక్క అలను అనుభవం చేయిస్తుంది మరియు ఉదాశీనతను అనుభవం చేయిస్తుంది. వినాశీప్రాప్తులు ఉన్నప్పటికీ అల్పకాలికంగా ఆ ప్రాప్తుల యొక్క సుఖాన్ని అనుభవం చేసుకుంటారు. సుఖంతో పాటు వెనువెంట ఇప్పుడిప్పుడే ప్రాప్తి స్వరూపం యొక్క అనుభవం అవుతుంది, మరలా ఇప్పుడిప్పుడే ఆ ప్రాప్తులు ఉన్నప్పటికీ అప్రాప్తి స్థితిని అనుభవం చేసుకుంటారు. నిండుగా ఉన్నప్పటికీ కూడా ఖాళీగా అనుభవం చేసుకుంటారు. అన్నీ ఉన్నప్పటికీ కూడా ఇంకా ఏదో కావాలి అనే అనుభూతిని చేసుకుంటూ ఉంటారు. ఎక్కడైతే కావాలి, కావాలి అనేది ఉంటుందో అక్కడ ఎప్పుడు కూడా సంతుష్టంగా ఉండలేరు. మనస్సుతో రాజీగా, తనువుతో రాజీగా మరియు ఇతరులతో కూడా సదా రాజీగా ఉండ లేరు.స్వయం ఏదోక విషయంలో స్వయంతో కోపంలోకి వచ్చి అవసరం లేనప్పటికీ ఇతరులతో కోపగించుకుంటూ ఉంటారు.ఎందుకంటే కోపంలోకి రావటం అంటే రహస్యాన్ని తెలుసుకోలేకపోవటం.అధికారి అయ్యి కర్మేంద్రియాలతో కర్మ చేసే రహస్యం అర్ధం చేసుకోలేదు. కర్మాతీతస్థితిలో ఉన్నవారు ఎప్పుడూ కోపంలోకి రారు ఎందుకంటే వారు కర్మసంబంధం మరియు కర్మబంధన యొక్క రహస్యాన్ని తెలుసుకుంటారు. కర్మ చేయండి కానీ వశీభూతం అయ్యి కాదు, అధికారిగా, యజమాని అయ్యి చేయండి. కర్మాతీతం అంటే మీ వెనుకటి కర్మలఖాతా యొక్క బంధన నుండి కూడా ముక్తి అవ్వాలి. వెనుకటి కర్మలఖాతాకి ఫలస్వరూపంగా తనువుకి రోగం వచ్చినా, మనస్సు యొక్క సంస్కారాలు ఇతర్మాల సంస్కారాలతో కలవకపోయినా కానీ కర్మాతీతంగా ఉంటుంది. కర్మభోగానికి వశం కాకుండా యజమాని అయ్యి పూర్తి చేసుకుంటారు. కర్మయోగి అయ్యి కర్మభోగాన్ని పూర్తి చేసుకోవటం ఇదే కర్మాతీతస్థితికి గుర్తు. యోగం ద్వారా కర్మభోగాన్ని నవ్వుతూ శూలం నుండి ముల్లుగా చేసుకుని భస్మం చేసుకోవాలి అంటే కర్మభోగాన్ని సమాప్తి చేసుకోవాలి. వ్యాధి రూపంగా కాకూడదు.ఎవరైతే వ్యాధి రూపంగా అవుతారో వారు వ్యాధిని వర్ణన చేస్తూ ఉంటారు మనస్సులో కూడా వర్ణన చేస్తారు మరియు నోటితో కూడా వర్ణన చేస్తూ ఉంటారు.రెండవ విషయం, వారు వ్యాధిరూపంగా అయిన కారణంగా స్వయం కూడా అలజడి అవుతారు మరియు ఇతరులని కూడా అలజడి చేస్తారు. వీరు అరుస్తూ ఉంటారు మరియు కర్మాతీత స్థితిలో ఉండేవారు ఒకొక్కరు చిన్న బాధ అయినా కానీ ఎక్కువ అరుస్తారు, ఒకొక్కరు పెద్ద బాధ అయినా కానీ ఓర్చుకుంటారు. కర్మాతీతస్థితిలో ఉండేవారు దేహానికి యజమానిగా ఉన్న కారణంగా కర్మభోగం ఉనప్పటికీ కూడా అతీతంగా ఉండే అభ్యాసిగా ఉంటారు. మధ్యమధ్యలో అశరీరీస్థితి యొక్క అనుభవం జబ్బుకి అతీతంగా చేస్తుంది. ఏవిధంగా అయితే సైన్స్ సాధనాల ద్వారా మత్తు ఇంజక్షన్ చేసి మూర్ఛితులుగా చేస్తారు కదా అప్పుడు రోగం ఉన్నప్పటికీ మర్చిపోతారు. మందు యొక్క నషా ఉన్న కారణంగా రోగం అనుభవం

Created by Universal Document Converter

అవ్వదు. కర్మాతీత స్థితిలో ఉండేవారు అశరీరీ అభ్యాసిగా ఉన్న కారణంగా మధ్యమధ్యలో ఈ ఆత్మిక ఇంజెక్షన్ చేసుకుంటారు. అందువలనే శూలం ముల్లు వలె అనుభవం అవుతుంది. మరొక విషయం ఏమిటంటే - తండ్రిని అనుసరించే వారిగా ఉన్న కారణంగా, విశేష అజ్ఞాకారి అయినందువలన ప్రత్యక్షఫలంగా బాబా నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి 1. అశరీరీ అయ్యే అభ్యాసం 2. ఆజ్ఞాకారి అయినదానికి ప్రత్యక్షఫలంగా బాబా యొక్క ఆశీర్వాదాలు, రోగాన్ని అంటే కర్మభోగాన్ని కూడా శూలం నుండి ముల్లుగా చేస్తాయి. కర్మాతీత శ్రేష్ఠ ఆత్మ కర్మభోగాన్ని కర్మయోగం యొక్క స్థితిలోకి మార్చుకుంటుంది.ఇలా అనుభవం చేసుకుంటున్నారా లేదా పెద్ద విషయంగా భావిస్తున్నారా? సహజమా లేక కష్టమా? చిన్న దానిని పెద్ద విషయంగా చేయటం లేక పెద్ద దానిని చిన్నదానిగా చేయటం - ఇది మీ స్థితిపై ఆధారపడి ఉంటుంది. అలజడి అవ్వటం లేదా అధికారి స్థితి యొక్క గౌరవంలో ఉండటం - ఇది మీ స్థితిపై ఆధారపడి ఉంటుంది. ఏమయ్యింది అనుకోవటమైనా లేదా ఏది జరిగినా మంచిదే అని అనటం కూడా మీ స్థితిపై ఆధారపడి ఉంటుంది. ఈ నిశ్చయం చెడుని కూడా మంచిగా మారుస్తుంది. ఎందుకంటే కర్మలఖాతా పూర్తి అవుతున్న కారణంగా మరియు సమయ ప్రమాణంగా డ్రామానుసారంగా పరిక్షలు వస్తున్న కారణంగా, కొన్ని విషయాలు మంచిరూపంలో ఎదురుగా వస్తాయి. మరియు కొన్ని విషయాలు మంచివే అయిన్నప్పటికీ బయటికి నష్టం కలిగించే రూపంలో ఉంటాయి.ఇటువంటి విషయాలు చాలా వస్తాయి. ఇప్పటివరకు ఈ రూపాలతో చాలా విషయాలు వస్తూ ఉన్నాయి మరియు వస్తుంటాయి కూడా కానీ ఆ నష్టం యొక్క పరదా లోపల లాభం దాగి ఉంటుంది. బయటికి ఆ పరదా నష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ కొద్ది సమయం ధైర్యంతో, సహనశీలత స్థితిలో, అంతర్ముఖి అయ్యి చూస్తే బయట పరదా లోపల దాగి ఉన్న లాభమే మీకు కనిపిస్తుంది. పైది చూస్తున్నప్పటికీ కనిపించదు. హోలీ హంసలు కదా? హంస ఎలా అయితే రాళ్ళు మరియు రత్నాలను వేరు చేస్తుందో అదేవిధంగా హోలీహంసలైన మీరు నష్టంలో ఉన్న లాభాన్ని తీసుకుంటారు, నష్టం మధ్యలో కూడా లాభాన్ని వెతుకుతారు.అర్ధమైందా? తొందరగా భయపడి పోతున్నారు కదా! దీని ద్వారా ఏమౌతుంది? ఏదైతే మంచిగా ఆలోచించాలను కుంటున్నారో అది కూడా భయపడిన కారణంగా మారిపోతుంది. కనుక భయపడకండి. కర్మని చూసి కర్మబంధనలో చిక్కుకోకండి. ఏమౌతుంది, ఏవిధంగా అవుతుంది, ఇలా అవ్వకూడదు,నాకే ఎందుకు అవుతుంది, నా భాగ్యం ఇంతేనేమో, ఈ త్రాడులతో బంధించుకుంటూ వెళ్ళిపోతున్నారు. ఆ ఈ సంకల్పాలే త్రాడులు. అందువలనే కర్మబంధనలోకి వచ్చేస్తున్నారు. వ్యర్ధసంకల్పాలే కర్మబంధన యొక్క సూక్ష్మత్రాళ్ళు. కర్మాతీత ఆత్మ ఏది జరిగినా మంచిదే, నేను కూడా మంచి వాడిని, బాబా కూడా మంచివాడు, డ్రామా కూడా మంచిది అంటుంది. ఇది బంధనాలు త్రెంచడానికి కత్తెర వలె పని చేస్తుంది. బంధనాలు తెగిపోతే కర్మాతీతంగా అయిపోతారు కదా! కళ్యాణకారి బాబా యొక్క సంతానం అయిన కారణంగా సంగమయుగంలో ప్రతి సెకను కళ్యాణకారియే. ప్రతి సెకను కళ్యాణం చేయడమే మీ వ్యాపారం. సేవయే కళ్యాణం చేయడం. బ్రాహ్మణుల వ్యాపారమే - విశ్వపరివర్తన, విశ్వకళ్యాణి. ఆ విధమైన నిశ్చయబుద్ధి ఆత్మ కొరకు ప్రతి ఘడియ కళ్యాణం నిశ్చితమై ఉంది. అర్ధమైందా? ఇప్పుడైతే కర్మాతీతస్థితి యొక్క పరిభాష చాలా ఉంది. కర్మలగతి ఎంత గుహ్యమైనదో అదేవిధంగా కర్మాతీతస్థితి యొక్క పరిభాష కూడా చాలా గొప్పది. మరియు కర్మాతీతంగా

Created by Universal Document Converter

అవ్వటమనేది తప్పనిసరి. కర్మాతీతంగా అవ్వకుండా వెంట వెళ్ళలేరు. వెంట ఎవరు వెళ్తారు? ఎవరైతే సమానం అవుతారో వారే వెళ్తారు. బ్రహ్మాబాబాను చూసారు కదా, కర్మాతీతస్థితిని ఎలా పొందారు? కర్మాతీతంగా అవ్వటంలో అనుసరించడం అంటే వెంట వెళ్ళడానికి యోగ్యులుగా అవ్వటం. ఈ రోజే ఇంతే చెప్తున్నాను, ఇంత వరకు పరిశీలించుకోండి. తర్వాత మిగిలింది వినిపిస్తాను. మంచిది.

**సర్వ అధికారి స్థితిలో స్థితులయ్యే వారికి, కర్మబంధనను కర్మసంబంధంలోకి మార్చుకునే వారికి, కర్మబోగాన్ని కర్మయోగం యొక్క స్థితిలో శూలాన్ని ముల్లుగా చేసుకునేవారికి, ప్రతి సెకను కళ్యాణాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా బ్రహ్మాబాబా సమానంగా సమీపస్థితిని అనుభవం చేసుకునే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మననశక్తి మరియు మగ్నస్థితి ...... 23-12-87

**కిస్‌మిస్ వలె మధురంగా తయారుచేసేటువంటి, డబల్ రాజ్యాధికారిగా తయారుచేసేటువంటి, ప్రతి రోజు సంతోషం యొక్క ఆహారం తినిపించే బాప్‌దాదా మాట్లాడుతున్నారు.**

ఈరోజు డబల్ కిరీటధారి, డబల్ రాజ్యాధికారిగా తయారుచేసేటువంటి బాబా విశేషంగా తన యొక్క డబల్ విదేశీ పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా చూస్తున్నారు- నలువైపుల ఉన్న డబల్‌విదేశీ స్నేహి, సహయోగి పిల్లలు సదా ఉత్సాహ, ఉల్లాసాలతో స్నేహం మరియు సేవ రెండింటిలో ముందుకి వెళ్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో బాబా యొక్క ప్రత్యక్షత జెండా ఎగరవేయాలి అనే ఉత్సాహం ఉంది. ప్రతి రోజు ఉత్సాహంతో సంగమయుగం యొక్క ఉత్సవాన్ని అనుభవం చేసుకుంటూ ఎగురుతూ వెళ్తున్నారు. ఎందుకంటే ఎక్కడ ప్రతి సమయం ఉత్సాహం ఉంటుందో, బాప్‌దాదా యొక్క స్మృతి ద్వారా మిలనం యొక్క ఉత్సాహం, సేవ ద్వారా ప్రత్యక్షఫల ప్రాప్తి యొక్క ఉత్సాహం - ఈ రెండు ఉత్సాహాలు ప్రతి సెకను, ప్రతి రోజు ఉత్సవంగా అనుభవం చేయిస్తాయి. ప్రపంచం వారు విశేషంగా ఉత్సవం రోజునే ఉత్సాహాన్ని అనుభవం చేసుకుంటారు కానీ బ్రాహ్మణాత్మలకు సంగమయుగమే ఉత్సవయుగం. ప్రతి రోజు క్రొత్త ఉత్సాహం, ఉల్లాసం స్వతహాగానే అనుభవం అవుతూ ఉంటాయి. అందువలనే సంగమయుగం యొక్క ప్రతి రోజూ సంతోషం యొక్క ఆహారం తింటూ, బాబా ద్వారా లభించిన అనేక ప్రాప్తుల యొక్క గుణాలను పాడుతూ డబల్ లైట్ అయ్యి సదా ఉత్సాహంలో నాట్యం చేస్తూ ఉంటారు.

ఉత్సవంలో ఏమి చేస్తారు? తింటూ ఉంటారు, పాడుతూ ఉంటారు మరియు నాట్యం చేస్తారు. ఇప్పుడు విదేశాల్లో విశేషంగా క్రిస్‌మస్ జరుపుకోవడానికి తయారీలు చేస్తున్నారు. తినటం, పాడటం, బాజాలు మ్రోగించటం, నాట్యం చేయటం - ఇదే చేస్తారు కదా! మరియు అందరూ కలుసుకుంటారు. మీరు ప్రతి రోజు ఏమి చేస్తున్నారు? అమృతవేళ నుండి రాత్రి వరకు ఇదే పని చేస్తున్నారు కదా! సేవ కూడా చేస్తున్నారు, సేవ అంటే జ్ఞాననృత్యం చేస్తున్నారు. బాప్‌దాదా యొక్క గుణాల యొక్క పాట ఆత్మలకి వినిపిస్తున్నారు! అంటే రోజూ ఉత్సవం జరుపుకుంటున్నారు కదా! సత్యమైన బ్రాహ్మణులు ఈ కార్యం చేయకుండా ఒక రోజు కూడా ఉండరు. సంగమయుగం

Created by Universal Document Converter